ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఆహ్వానం



కార్తీకమాస ఉత్సవాలకు రండి

వికారాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : అనంత పద్మనాభస్వామి దేవాలయంలో జరగనున్న కార్తీకమాస ఉత్సవాలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఆలయం అర్చకులు ఆహ్వానించారు. ఈనెల 11 నుంచి 25వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ఉత్సవాలకు రావాలని కోరుతూ శనివారం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ ఎన్.పద్మనాభం, ఈవో టి.నరేందర్, శాంతకుమార్, నిఖిల్ ఆహ్వాన పత్రిక అందజేశారు. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత స్వామి వారిని దర్శించుకుంటానని స్పీకర్ వారికి హామీ ఇచ్చారు.



వికారాబాద్‌లో పొగమంచు

కమ్మేసిన మంచు దుప్పటి

వికారాబాద్‌తో పాటు అనంతగిరులను మంచు దుప్పటి కమ్మేసింది. శనివారం తెల్లవారు జామున ఎటువైపు చూసినా మంచు కమ్మేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. లైట్లు వేసుకుని ప్రయాణాలు సాగించారు. వాకింగ్ వెళ్లిన వారు, మునిసిపల్ సిబ్బంది, పనుల నిమిత్తం బయటకు వచ్చిన వారికి రహదారులు కన్పించనంత మంచు కురియడంతో ఇబ్బందులు తప్పలేదు. అయితే అనంతగిరి అడవి మాత్రం ఊటీని తలపించింది. ఆ మార్గంలో వెళ్లేవారు ప్రకృతి అందాలను చూసి పరవశించిపోయారు.

- వికారాబాద్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి)

సమాచారం



అనంతగిరి మార్గం బంద్

వికారాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్ అనంతగిరి మీదుగా కేరెళ్లి వెళ్లే మార్గాన్ని అధికారులు శనివారం మూసి వేశారు. ఆ మార్గంలో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టడంతో అధికారులు ఆ దారిని మూసివేసి ఇతర మార్గాల నుంచి వాహనాలను పంపించారు. సమాచారం తెలియకుండా వెళ్లిన వాహనదారులు కొంత ఇబ్బందులు పడినా, అటవీ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్డు చాలా రోజుల తర్వాత మరమ్మతులు చేపట్టడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎంపిక

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సనాబేగం ఎంపిక



ధారూరు, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): నాగసమందర్ గ్రామానికి చెందిన విద్యార్థిని సనాబేగం అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో 8వ తరగతి చదువుతున్న సనాబేగం వికాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి, అతర్వాత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి అండర్-14 కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు.

ఆరోగ్య సేవల్లో సామర్థ్యం పెంపే లక్ష్యం

డీఎంహెచ్‌వో రఘునాథస్వామి

మేడ్చల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఆరోగ్య సేవల్లో సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రఘునాథస్వామి తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం రొటీన్ ఇమ్యూనైజేషన్(ఆర్ఐ)పై జరిగిన శిక్షణలో ఆయన మాట్లాడారు. వ్యాక్సిన్ కవర్‌ను పెంచడం, ఆరోగ్యసేవలను మెరుగుపరచడం లక్ష్యంగా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. అర్బన్ పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానలోని వైద్య అధికారులకు మార్గనిర్దేశం చేశారు.



కార్గిల్ యుద్ధం జరిగిన ప్రాంతంలో తోటి సైనికులతో భాస్కర్

తే చల్!

ఆర్మీలోకి హస్నాబాద్ యువకులు



హస్నాబాద్‌కు చెందిన సోల్జర్ గోవర్ధన్‌గౌడ్

Sunday Special

ఆ పల్లెనిండా భరతమాత ముద్దు బిడ్డలే. వంద మందికి పైగా సైన్యంలో చేరి దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ మాతృభూమి రుణం తీర్చుకుంటున్నారు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు, ముగ్గురు చొప్పున ఆర్మీలో చేరి దేశభక్తిని చాటుకుంటున్నారు. దేశసేవలో ఉన్న ఆనందం మరెక్కడా లేదని నిరూపిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్న దుద్యాల్ మండలం హస్నాబాద్ గ్రామానికి ఎవరైనా జై కొట్టాల్సిందే.

- గ్రామం నిండా ఆర్మీ జవాన్లే
- దేశ రక్షణలో హస్నాబాద్ యువకులు
- ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరు, ముగ్గురు
- వంద మందికిపైగా ఆర్మీలో సేవలు

కొడంగల్ రూరల్, నవంబరు 2 : నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉంటూ... మాతృభూమి సేవలో తరించే జవాన్ల త్యాగం వెలకట్టలేనిది. హస్నాబాద్ గ్రామం నుంచి వందకు పైగా ఆర్మీలో చేరి దేశ రక్షణలో నిమగ్నమయ్యారు. గ్రామ యువకులు ఆర్మీలో చేరి ఢిల్లీ, అరుణాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, రాజస్థాన్, బెంగళూర్, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. మొదటగా గ్రామానికి చెందిన ఇంతియాజ్ అలీ ఆర్మీలో జవాన్‌గా చేరి దళ కమాండర్ స్థాయికి ఎదిగి 1971లో జరిగిన యుద్ధంలో పాల్గొన్నారు. అనంతరం 1982లో జరిగిన కార్గిల్ యుద్ధ సమయంలో అనుభవమున్న దళ కమాండర్లు కావాల్సి వచ్చింది. దీంతో అప్పటికే ఉద్యోగ విరమణ పొందిన ఇంతియాజ్ అలీ సేవలను ఆర్మీ మళ్లీ వినియోగించుకుంది. ఆయన వృత్తిలో కొనసాగుతూనే

- మిగతా 7వ పేజీలో..



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

జిల్లాలో 126 కేంద్రాల ఏర్పాటు

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈనెల 4 నుంచి తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్య సేకరణ, సీఎంఆర్ సేకరణపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నిర్వహించిన కాన్ఫరెన్స్‌కు హాజరై మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. దొడ్డు, సన్నరకం ధాన్యాన్ని వేరువేరుగా సేకరించి మార్గదర్శకాలకు అనుగుణంగా గుర్తులను సూచించాలని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలుకు 126 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి 1.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సంకల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. 126 కొనుగోలు కేంద్రాలకు గాను 34 ఐకేపీ, 61 పీఏసీఎస్, 31 డీసీఎంఎస్ ఏజెన్సీల ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఎండబెట్టిన, తేమ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, డిప్యూటీ డీఆర్డీవో సరోజ తదితరులు పాల్గొన్నారు.

చెరువుకు గండి..

పంట పొలాల్లోకి చేరిన నీరు

మర్పల్లి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు చెరువు తూముకు గండి కొట్టడంతో పత్తి పొలాల్లోకి నీరు చేరి రైతులకు తీవ్ర నష్టం జరిగింది. కల్కోడ గ్రామంలో చంద్రన్నసాగర్ చెరువు తూముకు గుర్తు తెలియని వ్యక్తులు గండి కొట్టడంతో పక్కనే ఉన్న రైతు బంటారం బాలమణి, ఫాతీమాబీ, షకీల్‌కు చెందిన మూడు ఎకరాల పత్తి పంట నీరు చేరడంతో తీవ్ర నష్టం జరిగిందని వాపోయారు. అకాల వర్షాలకు అంతంత మాత్రంగానే ఉన్న పత్తి సాగు నీరు చేరడంతో పత్తి పంట పూర్తిగా దెబ్బతిని తీరని నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యకు పాల్పడిన వారిపై అధికారులు చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని కోరారు.



నీట మునిగిన పత్తి చేను

సాకారం దిశగా.. ఇంటి కల!



ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు సన్నాహాలు

- తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు
- జిల్లాకు 11,750 యూనిట్లు మంజూరయ్యే అవకాశం
- ప్రజాపాలనలో 2,64,242 దరఖాస్తులు
- ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో గ్రామ సభల్లో అర్హుల ఎంపిక
- ప్రభుత్వ మార్గదర్శకాల కోసం ఎదురుచూపులు

వికారాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించడంతో ఆశావహుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఎన్నో సంవత్సరాలుగా తమ సొంతింటి కల సాకారం చేసుకునేందుకు ఎదురు చూస్తున్న వేలాది మంది పేదల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఆశలు చిగురింపజేసేలా చేస్తోంది. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం.. త్వరలో ఎంపిక ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మించి ఇస్తామని అప్పటి పాలకులు పలుమార్లు హామీలు గుప్పించినా జిల్లాలో ఒక్కరికి కూడా పంపిణీ చేయలేకపోయారు. గత ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకం కింద జిల్లాకు 10,280 యూనిట్లు మంజూరు కాగా, గత ఆగస్టు నెలలో 57,571 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆన్‌లైన్ ప్రక్రియ కూడా పూర్తి చేశారు. అదే సమయంలో ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఆ ప్రక్రియకు బ్రేక్ పడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం తీసుకవచ్చిన గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేసి దాని స్థానంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబరు 28 నుంచి ఈ ఏడాది జనవరి 6వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించిన అభయ హస్తం ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 2,64,242 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో వేగం పెంచి.. త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

11,750 ఇళ్లు మంజూరు

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని దశల వారీగా అమలు చేయనున్నారు. తొలి విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,500 గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, జిల్లాకు 11,750 ఇందిరమ్మ గృహాలు మంజూరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. జిల్లా పరిధిలో నాలుగు మునిసిపాలిటీలు, 599 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి ఉపయోగ పడే విధంగా వివిధ రకాల మోడళ్లలో ఇంటి నమూనాలను సిద్ధం చేయనున్నారు. లబ్ధిదారులు తమకు ఉపయోగ పడే విధంగా ఇంటి నిర్మాణం చేపట్టినా.. ఆ ఇంట్లో వంట గది, టాయిలెట్ తప్పనిసరిగా ఉండాలనే నిబంధన విధించనున్నారు.

తొలి విడతలో ఖాళీ స్థలం ఉన్న వారికే..

పేదల సొంతింటి కల సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మొదట సొంత స్థలం ఉన్న పేదలకే వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇంటి కోసం వచ్చిన దరఖాస్తుల్లో మొదట అర్హులు ఎంత మంది ఉన్నారనేది గుర్తించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు అనుసరించాల్సిన

- మిగతా 8వ పేజీలో..

దేశంలోనే తొలిసారి

కులగణన

- బలహీన వర్గాలకు సర్వే దోహదం
- శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



7

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో త్వరలో...

ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభం

- 50ఎంబీబీఎస్ సీట్లతో తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు
- ఈసీఐఎల్‌లో తాత్కాలిక భవనం కేటాయింపు



7

కార్తీక పూజలు షురూ

కీసర/ఘట్‌కేసర్‌రూరల్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం మొదటిరోజు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన కీసరగుట్ట రామలింగేశ్వరుడి ఆలయంలో కార్తీక మాసోత్సవ పూజలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మాసంరోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు గర్భాలయంలోని మూల విరాట్‌కు శ్రీ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. మాల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఎంపీ కీసరలోని జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ చినింగని సుధాకర్ ఇంట్లో అల్పాహారం చేశారు. కాగా సోమవారం కీసరగుట్ట ఆలయంలో సామూహిక దీపోత్సవంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొంటారని, 200 మంది మహిళలకు పసుపు, కుంకుమ, గాజులు, ఇతర వస్త్రములతో కూడిన కిట్టును అందజేయనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కాగా ఎదులాబాద్‌లోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు కంట్లం శంకరప్ప, ఓం ప్రకాష్, చెన్నప్ప, ప్రదీప్, నరేష్, ఆలయ పూజారి కుమార్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కీసరగుట్టపై స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల క్యూ

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల




ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR బికాన్ - హైటెక్‌సిటీ | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | జె.పి.సినిమాస్ - చందానగర్

PVR ఎస్‌ఐ - వరంగల్ | గీతా - నిజామాబాద్ | PVR సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ | PVR వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | మరియు మీ అభిమాన థియేటర్లలో

NTR CINEMAS

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
AMB ఎ.ఎం.బి - గచ్చిబౌలి | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట | Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR బికాన్ - హైటెక్‌సిటీ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 07న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
AMB ఎ.ఎం.బి - గచ్చిబౌలి | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | Cinepolis సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట
PVR బికాన్ - హైటెక్‌సిటీ | Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | టివోలి - సికింద్రాబాద్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

SUCHIN CINEMAS LLP thro NTR Cinemas



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.50pm | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.20pm | INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 12.25pm

రాధిక 70 - వరంగల్ | లలిత మహల్ - నిజామాబాద్ | బాలాజీ 70 ఎంఎం ఎ/సి - జగిత్యాల
SVC శ్రీతిరుమల - ఖమ్మం | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,4.25,10.25 కన్నడ: 1.10PM | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,4.10,7.25

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,7.45 | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.35,7.55
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,7.25,10.50 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,7.30,10.45
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.10pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,4.20,7.35
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,11.00 | సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.35,4.30,7.40
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,7.25,10.50 | ఏషియన్ రాధిక - కాప్రా 10.40,4.35
PVR బికాన్ - హైటెక్‌సిటీ 11.00,7.45 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,7.25
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,4.25,11.00 | ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,7.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.00,4.10,10.45 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.45pm
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 4.15pm | సినిమాస్ - బాలానగర్ 1.20pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,7.45 | సినిమాస్ - చందానగర్ 1.35pm
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 1.15pm | సినీటౌన్ - మియాపూర్ 4.40pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 12.20,7.00 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,10.20 | మూవీటైమ్ - అమీర్‌పేట 4.15pm
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.00,7.30,10.40 | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 1.00pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.15,3.40,7.00 | స్కైమాల్ - సనత్‌నగర్ 4.15pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.20,7.40 | టివోలి - సికింద్రాబాద్ 11.00,7.30
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,7.40 | షా షహెన్‌షా - చింతల్ 9.30pm
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,7.50 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,1.25,7.35 | మూవీమ్యాక్స్ - మౌలాలి 10.45,5.00
Cinepolis సుధా - శాలిబండ 4.20pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.30,4.40,7.30

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ | 11.15,6.15

GLOBAL CINEMAS RELEASE

DIWALI BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | విమల్ 70 - బాలానగర్ | సాయిపూజ 70 - సూరారం
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | రాఘవేంద్ర 70 - బీబీనగర్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ | MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | MOVIETIME ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | MOVIETIME మ్యాక్స్ స్కైల్యాబ్ - సనత్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ | Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | Cinepolis సుధా - శాలిబండ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR గలేరియా - పంజాగుట్ట | ఏషియన్ రాధిక - కాప్రా
PVR బికాన్ - హైటెక్‌సిటీ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | షా షహెన్‌షా - చింతల్
మిరాజ్ సినిమాస్ - చందానగర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
లక్ష్మీనరసింహ - మియాపూర్ | INDRA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

ONE MEDIA thro GANESH BHARI 9296509333

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.00,2.15,6.00,9.15

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 | జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15 | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15

AMB ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 9.50,1.00,7.10,10.40

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.00,7.40,10.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,12.05,8.00	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.45,3.20,6.55,10.30	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.15,4.10,7.35,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 12.50,7.40	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.35,3.10,6.45,10.20	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.15,4.10,7.35,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,11.45,1.10,4.05,7.35,11.05	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,1.10,4.15,11.05	సినీటౌన్ - మియాపూర్ 10.10,4.20,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.00,11.10	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.20,12.55,4.15,10.50	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,4.20,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,1.50,4.10,7.40,11.10	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,1.15,7.45,11.20	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30,4.10,7.20,10.35
PVR గలేరియా - పంజాగుట్ట 9.55,1.00,1.30,4.05,7.05,10.35	Cinepolis సుధా - శాలిబండ 10.00,1.35,11.00	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,4.30,10.00
PVR బికాన్ - హైటెక్‌సిటీ 10.00,1.00,4.10,7.40,11.10	Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,1.10,4.20,11.05	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.00,4.30,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00,1.15,4.05,7.40,11.10	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.30,4.35,7.40,10.45	స్కైమాల్ - సనత్‌నగర్ 1.30,7.30
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.30,4.05,7.35,11.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15,1.20,7.30,10.45	టివోలి - సికింద్రాబాద్ 10.30,2.00,4.35,10.45
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 10.00,7.35,11.05	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.00,1.10,4.30,7.40,10.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.50,1.50,4.40,10.30
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,4.10,7.40,11.10	ఏషియన్ రాధిక - కాప్రా 1.35,7.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.05,1.35,7.40,11.10	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.25,4.30,7.40	షా షహెన్‌షా - చింతల్ 2.45pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.35,3.10,6.45,10.20	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20,1.30,7.35,10.50	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.25,3.00,6.35,10.10	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.05,4.50,8.00,11.10	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.45,1.00,4.25,8.00,11.15
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 11.15,2.50,6.25,10.00		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.30,4.35,7.40,10.45
		అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.15,7.35,10.55

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.30,6.00 | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30 | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15 | శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00 | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.00,6.00
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 1.15,2.15,6.15,9.15 | వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ 6.00pm
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

UNANIMOUS DIWALI BLOCKBUSTER



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,5.30,8.10,11.00	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.00,10.00,1.15,4.30,7.45,10.30,11.00	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
AMB ఎ.ఎం.బి - గచ్చిబౌలి 10.05,1.05,4.10,7.15,7.30,10.20	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.50,1.05,4.20,7.35,10.50	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.30,12.45,4.00,7.15,10.30	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	సినీటౌన్ - మియాపూర్ 10.00,1.10,7.50,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.30,10.15,12.45,4.00,7.15,7.55,10.30,11.15	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.50,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.45,7.45,11.00	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,4.50,7.20,8.05,10.35	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.25,4.45,7.45,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.45,1.00,4.15,7.30,10.45	Cinepolis సుధా - శాలిబండ 1.35,4.50,8.05,11.20	మూవీటైమ్ - అమీర్‌పేట 1.30,4.30,7.00,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 9.45,1.00,4.15,4.40,7.30,7.55,10.45	Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,4.30,7.30,7.45,11.00	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30,2.00,5.00,8.00,10.45
PVR బికాన్ - హైటెక్‌సిటీ 10.00,1.15,4.30,7.45,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,1.30,4.20,7.45,10.40	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,7.45,10.30
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.30,12.45,4.00,7.15,7.55,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.35,10.30	టివోలి - సికింద్రాబాద్ 10.40,1.30,7.40,10.50
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.45,1.00,4.15,7.30,7.55,10.45	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,4.35,7.45,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.50,7.40,10.40
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 9.45,1.00,4.15,7.30,10.45	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.45,10.45	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 9.30,12.45,4.00,7.15,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,4.30,7.35,10.30	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 9.50,1.05,4.20,7.35,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.35,7.30,10.35	లక్ష్మీకళ - మూసాపేట్ 9.30pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.15,3.40,4.30,7.45,11.00	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.25,4.35,7.25,10.35	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,2.00,4.20,8.15,11.15
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 9.40,12.55,4.10,7.25,10.40	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.10,4.20,7.30,10.40	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.45,4.45,7.45,10.45
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 9.10,10.00,1.15,4.00,4.30,7.15,7.45,10.50,11.00		అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.40,1.40,4.30,4.45,7.50,8.10,10.55

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15 | శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30 | మహావీర్ 70 - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.15,6.00,9.15 | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15 | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | పర్వతి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15 | వైజయంతి 70 - నాచారం 11.00,2.00,6.00,9.00 | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00 | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ 11.15,6.15,9.30 | BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15 | జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.45
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 | | ASIAN ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల





RAMAKRISHNA GLITTERATI - ABIDS
VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
TARAKARAMA 70MM - KACHIGUDA
SRISAIRAJA MUSHEERABAD | METRO 70MM BAHADURPURA | MEGHA DILSUKHNAGAR
AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS

PVR INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAHILLS | PRISM MALL - GACHIBOWLI | GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA

Cinépolis: LULU MALL - KUKATPALLY |MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI |SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

ASIAN CINEMAS: MCUBE |CINESQUARE | RADHIKA MJR SQUARE | CINEPLANET | SHIVA GANGA | CINEMART | SHA SHEHANSHA | GPR | JP CINEMAS| LAXMIKALA CINEPRIDE | MUKTA A2 SENSATION CINEMA | SWAPNA - KATEDAN

AAA CINEMAS AMEERPET | APARNA - NALLAGANDLA | TIVOLI

MIRAJ CINEMAS: SHALINI SHIVANI - DILSUKHNAGAR | GEETA - CHANDANAGAR |CINETOWN - MIYAPUR| CENTRAL MALL - BALANAGAR | RAGHAVENDRA - MALKAJGIRI

BVK VIJAYALAXMI | AMR MALL -MOULALI
SKYMALL | PLATINUM GACHIBOWLI AMEERPET

RUNNING SUCCESSFULLY



VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
RAMAKRISHNA 70MM - ABIDS
AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS

PVR INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAH ILLS | PRISM MALL - GACHIBOWLI | GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA

Cinépolis: MANJEERA LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

ASIAN CINEMAS: MCUBE |CINESQUARE |RADHIKA MJR SQUARE| CINEPLANET | SHIVA GANGA | JP CINEMAS | CINEMART | LAXMIKALA CINEPRIDE
SHA SHEHANSHA | MUKTA A2 SENSATION - KHAIRTABAD

AAA CINEMAS AMEERPET | APARNA - NALLAGANDLA | TIVOLI

MIRAJ CINEMAS: SHALINI SHIVANI - DILSUKHNAGAR | BALANAGAR GEETHA - CHANDANAGAR | MIYAPUR | RAGHAVENDRA - MALKAJGIRI

AMR -MOULALI | MOVIE TIME PLATINUM CINEMAS SKYMALL SANATHNAGAR
PLATINUM MOVIE TIME - GACHIBOWLI GOLD SPOT - AMEERPET | SRISAIRAJA 70MM MUSHEERABAD
MEGHA DILSUKHNAGAR | VIMAL 70MM BALANAGAR | METRO 70MM BAHADURPURA

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో త్వరలో
ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభం

- 50 ఎంబీబీఎస్ సీట్లతో తరగతుల నిర్వహణకు అధికారుల ఏర్పాట్లు
- ఈసీఐఎల్‌లో తాత్కాలిక ప్రైవేట్ భవనం కేటాయింపు

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో త్వరలో మరో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభం కానుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీని తాత్కాలికంగా నగరంలోని ఈసీఐఎల్‌లో ఓ ప్రైవేట్ భవనం ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మెడికల్ కాలేజీకి ఎన్ఎంసీ అనుమతి లభించడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి 50 ఎంబీబీఎస్ సీట్లతో అడ్మిషన్ ప్రక్రియ ఇప్పటికే పూర్తి చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇప్పటికే రెండు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. తాజాగా మరో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుతో జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులో వస్తాయని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కొత్త మెడికల్ కాలేజీకి ప్రిన్స్‌పాల్ నియామకంతో పాటు వైద్య విద్య బోధనకు సంబంధించి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం, అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. మెడికల్ విభాగాల అధ్యాపకుల నియామకాల ప్రక్రియను పూర్తి చేశారు. ఫర్నిచర్, ల్యాబ్‌లతో సహా మెడికల్ కాలేజీకి కావాల్సిన సర్జికల్ పరికరాలను అధికార యంత్రాంగం సమకూర్చింది. మొదటి ఏడాదిలో 50 ఎంబీబీఎస్ సీట్లతో భర్తీ చేసి క్రమంగా సీట్ల సంఖ్యను పెంచనున్నారు.


ఈసీఐఎల్‌లో తాత్కాలికంగా ప్రైవేట్ భవనంలో ఏర్పాటు చేస్తున్న కుత్బుల్లాపూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ

కుత్బుల్లాపూర్‌లో 20 ఎకరాల స్థలం కేటాయింపు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు మంజూరైన కుత్బుల్లాపూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి శాశ్వత భవనాన్ని నిర్మించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే 20 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఈ స్థలంలో సత్వరమే పనులు మొదలయ్యేలా సర్కారు చర్యలు ప్రారంభించినప్పటికీ ప్రభుత్వం కేటాయించిన స్థలం వివాదంలో ఉండటంతో పనుల్లో ఆలస్యం నెలకొంది. తాత్కాలికంగా ఈసీఐఎల్‌లోని ఓ ప్రైవేట్ భవనంలో ఈ ఏడాది నుంచి కాలేజీని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కాలేజీకి అనుబంధంగా మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఈ ఆస్పత్రి సామర్థ్యాన్ని 70 పడకల నుంచి 220 పడకలకు పెంచారు. వైద్యారోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు త్వరలోనే కాలేజీని ప్రారంభిస్తామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రఘునందస్వామి తెలిపారు.

తక్షణమే సర్వే ఏర్పాట్లు పూర్తి చేయండి


వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

తాండూరు, నవంబరు2(ఆంధ్రజ్యోతి): కుల గణన సర్వే విధులకు సంబంధించి అధికారుల అలసత్వంపై సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం తాండూరు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. సర్వేకు ఏ విభాగం నుంచి ఎందరిని నియమించారో తెలపాలని అడుగగా అధికారులు స్పష్టమైన వివరాలివ్వలేదు. ఎన్యుమరేటర్లకు బ్లాక్‌లు ఎలా విభజిస్తున్నారో సూపర్‌వైజర్‌ను అడిగారు. తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. సబ్‌కలెక్టర్ వెంట తహసీల్దార్ తారాసింగ్, మెప్మా పీడీ రవికుమార్, కమిషనర్ విక్రమసింహారెడ్డి, మేనేజర్ నరేందర్‌రెడ్డి ఉన్నారు.

కార్మిక చట్టాలను కాలరాస్తే సహించం


జెండాను ఆవిష్కరిస్తున్న రామస్వామి, పాల్గొన్న నాయకులు

మొయినాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి):కార్మికులు పోరాటాలతో సాధించుకున్న చట్టాను కాలరాస్తే సహించేది లేదని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా శనివారం మొయినాబాద్ మండల పరిధి కేతిరెడ్డిపల్లి స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జండావిష్కరణ కార్యక్రమానికి హాజరైన మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం చెల్లించాలన్నారు. 1920 అక్టోబరు 31న దేశంలో మొదట ఏర్పడిన కార్మిక సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. కార్మికులు కంపెనీల్లో పనిచేస్తూ, మరోపక్క స్వాతంత్ర్య పోరాటం చేశారని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలనలో 44 చట్టాలను సాధించుకున్న చరిత్ర ఏఐటీయూసీకే ఉందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, బీఎంకేయూ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివయ్య, చేవెళ్ల మండల అధ్యక్షుడు శివ, ప్రభాకర్, రాజు, రాములు, అమరేందర్, వెంకటేష్, మాల్లారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను విస్మరిస్తున్న బీజేపీ


ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

చౌదరిగూడ: కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తోందని పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం లాల్‌పహాడ్‌లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, బీకేఎంయూ నాయకుడు కృష్ణ, కార్మికులు వీరేష్, రమేష్, గోపాల్, పాండు, పాపయ్య, జంగమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

ఎస్ఎంసీ సొంతంగా విద్యార్థులకు భోజనం ఏర్పాటు


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న సత్యనారాయణరెడ్డి

చేవెళ్ల, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధి దేవుని ఎర్రవల్లిలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టారు. స్కూల్‌మేనేజ్‌మెంట్ కమిటీ ఇకపై రోజూ సొంత డబ్బుతో విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి భోజన కార్యక్రమం ప్రారంభం సందర్భంగా తెలిపారు. అక్షయపాత్ర భోజనంతో విద్యార్థులకు పోషకాలు లభించడం లేదన్నారు. దూర ప్రాంతాల్లో ఉదయం వండి పాఠశాలలకు సరఫరా చేస్తున్నారని, ఆ భోజనం రుచిగా ఉండడం లేదన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఆలోచించి పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సామ రంగారెడ్డి, కరికే శ్రీనివాస్, అరుణ్‌కుమార్, విఠల్‌రెడ్డి,మల్‌రెడ్డి, మాణిక్యం, ఈశ్వర్, శ్రీనివాస్, రవీందర్, శ్రీపాల్, రాజు, జంగయ్య, రాజిరెడ్డి, రమేశ్, బుచ్చయ్యగౌడ్, శ్యామలయ్య పాల్గొన్నారు.

తే చల్!


జమ్మూ కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న గొల్ల మల్లేశ్

(5వ పేజీ తరువాయి)

తోటి సైనికులకు యుద్ధ నైపుణ్యాలు వివరించి. శిక్షణిచ్చి ప్రభుత్వ మెప్పు పొందారు. అలాగే గ్రామానికి చెందిన మఠంల మహేశ్ 2010లో సుడాన్ దేశంలో ఆరునెలలు జవాన్‌గా పనిచేశాడు. జవాన్ ఎంట్ల కృష్ణ మాజీ రాష్ట్రపతి శంకర్‌దయాల్‌శర్మకు గార్డుగా పని చేశాడు.


ఒకరిని చూసి మరొకరు ...

గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు, ముగ్గురు సైన్యంలో చేరి దేశభక్తిని చాటుకుంటున్నారు. బోయిని వెంకటయ్య, బోయిని కృష్ణ, బోయిని సంతోశ్‌కుమార్ ఒకే కుటుంబం నుంచి ఆర్మీలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొంది ప్రస్తుతం ఇతర ఉద్యోగాలు చేస్తున్నారు. నాయికోటి హన్మంతు, గొల్ల రాములు, గొల్ల ఆశప్ప, బిజ్జారం రాములు, బోయిని శ్రీనివాస్, బొంగు వెంకటేశ్, ముత్యపుగారి పకీరప్ప కుటుంబాల నుంచి ఇద్దరు చొప్పున సైన్యంలో చేరి విధులు నిర్వహిస్తున్నారు. ఇలా గ్రామ యువకులు ఒకరిని చూసి మరొకరు సైన్యంలో చేరేందుకు ఆసక్తి చుపుతున్నారు.

దేశ సేవలోనే ఆనందం

దేశసేవలో ఆనందం ఉందని జవాన్లు అంటున్నారు. హస్నాబాద్ యువకులు. ఉద్యోగ్యం నుంచి సెలవులపై గ్రామానికొస్తే గ్రామస్తులు చూపించే ఆదరణతో తమకు ఎంతో సంతోషం కలుగుతుందని చెబుతున్నారు. దేశ రక్షణలో ఉన్నందుకే ఇంతటి అభిమానం చూపుతున్నారని అంటున్నారు. ఏడాదిలో 90రోజులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో గడపడం, మిగతా రోజుల్లో సైన్యంలోని సహచరులే తమ కుటుంబం అనుకుంటామని వారు తెలిపారు.

యువతకు సదుపాయాలు కల్పించాలి



ఏటా ఆర్మీలో చేరికలతో మా గ్రామానికి గుర్తింపొచ్చింది. యువతకు గ్రామంలో ప్రత్యేకంగా సదుపాయాలు కల్పిస్తే మరింత మంది ఆర్మీలో చేరే అవకాశముంది. ఇందుకు ప్రభుత్వం స్థానికంగా యువతకు వ్యాయామ పరికరాలు, జిమ్ వంటి ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలి.

\- బి.వెంకటయ్య, రిటైర్డ్ జవాన్, హస్నాబాద్

సైన్యంలో చేరడం గౌరవంగా భావిస్తాం



ఆర్మీలో చేరడం గౌరవంగా భావిస్తాం. కుటుంబాన్ని వదిలి వెళ్లడం కొంత కష్టంగా అనిపించినా విధుల్లోకి చేరగానే దేశ సేవలో నిమగ్నమవుతాం. దీంతో అన్నింటినీ మరిచిపోతాం. మా గ్రామం నుంచి ఎంతో మంది ఆర్మీలో చేరడం గర్వంగా ఉంది. గ్రామ వారసత్వంగా భావించి ఆర్మీలో చేరేందుకు యువత ముందుకొస్తున్నారు.

\- కకునూరి అశోక్, సైనికుడు, హస్నాబాద్

సామాజిక న్యాయం కోసమే కుల గణన

అమనగల్లు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): సామాజిక న్యాయం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపడుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్ర భుత్వ ఆదాయాన్ని సామాజికవర్గాల వారీగా పంచి పేదల ఆర్థికాభివృద్ధికి బాటలు వేయలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయం అన్నారు. కుల గణన సర్వేపై శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఆమనగల్లు, కల్వకుర్తి, కడ్తాల్, వెల్దండ, మాడ్గుల, తలకొండపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నవంబరు 6 నుంచి 26 వరకు నిర్వహించే కుల గణనపై శ్రేణులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. కుల గణన సమగ్రంగా చేపట్టేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సర్వే దేశానికే రోల్ మోడల్ కానుందని చెప్పారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించేలా చూడాలని కోరారు. ఎన్నికల్లో పార్టీ అధినాయకుడు రాహుల్‌గాంధీ కుల గణన చేస్తామని ప్రజలకు మాటిచ్చారని, ఆ మేరకే సీఎం సర్వేకు శ్రీకారం చుట్టారన్నారు. కులగణన అనంతరమే ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీసింగ్, పీసీసీ మెంబర్ ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, విజయ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు భృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జగన్, ప్రభాకర్‌రెడ్డి, బిచ్యానాయక్, శ్రీకాంత్‌రెడ్డి, మోతీలాల్, నాయకులు కొండల్‌రెడ్డి, జి.భాస్కర్‌రెడ్డి, చందోజీ, హన్మనాయక్, భగవాన్‌రెడ్డి, వెంకటేశ్, జహంగీర్‌బాబ, అలీ, కృష్ణ, వేణుగోపాల్, ఖాదర్, కృష్ణ, శ్రీశైలం, ఫరీద్, శ్రీకాంత్, బాబ, విజయ్‌రాథోడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో సర్వే షురూ

- రెవెన్యూ, అటవీ శాఖల సర్వే
- అటవీ ప్రాంత హద్దుల గుర్తింపు

బషీరాబాద్,నవంబరు2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ-కర్ణాటక సరిహద్దు అటవీ భూమి హద్దులను రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు శనివారం గుర్తించారు.మైల్వార్ ఫారెస్టు సరిహద్దు తండాల కన్నడిగులు అడవిని ఆక్రమించి సాగు చేసుకుంటున్నారు. 650 ఎకరాలకుపైగా తెలంగాణ అటవీ భూములను కబ్జా చేశారని ఇటీవల రెవెన్యూ అధికారుల సర్వేలో తేలింది. మరోమారు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేస్(డీఐ) శివకుమార్, తాండూరు ఫారెస్ట్ రేంజర్ శ్రీదేవిసరస్వతి, సెక్షన్ అధికారి స్నేహశ్రీ, బీట్ అధికారి మల్లప్ప, సర్వేయర్లు రవి, ప్రభుకుమార్ సర్వే చేశారు. త్వరలోనే కర్ణాటక అధికారులతో కలిసి హద్దులు పాతుతామన్నారు.

త్వరలో హద్దుల సమస్య పరిష్కారం

ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయిలో తాండూరు ప్రాంత అటవీ భూముల కబ్జాల అంశం చర్చకు రావడం, సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పట్టుబట్టి రంగంలోకి దిగడంతో సర్వే పనులు చేపట్టారు. కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ, అటవీ శాఖలు రంగంలోకి దిగాయి. కబ్జాలోని తెలంగాణ అటవీ భూముల స్వాధీనానికి చర్యలు తీసుకుంటున్నారు. రెండు రాష్ట్రాల అధికారులు జాయింట్ సర్వేచేసి రెండు రాష్ట్రాల కలెక్టర్ల నేతృత్వంలో సర్వే మేరకు హద్దులు నిర్ణయిస్తారు.


మ్యాప్ ప్రకారం జాయింట్ సర్వే చేస్తున్న అధికారులు

ఐకమత్యంతోనే ఆధిపత్యం సాధ్యం



ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): యాదవులు ఐకమత్యంతో ముందుకు సాగితే ఆధిపత్యం సాధ్యం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ నెల 10న షాద్‌నగర్‌లో నిర్వహించే సదర్ ఉత్సవ పోస్టర్‌ను శనివారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో సంఘాల ముఖ్య నాయకులందరు హాజరయ్యారు.వారితో ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణుడి వంశానికి చెందిన యాదవులు నీతి, నిజాయితో ఉంటారని, యాదవులను తాను గౌరవిస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం యాదవులకు రాజకీయావకాశాలు కల్పిస్తూ, సదర్ ఉత్సవాలకు ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. షాద్‌నగర్‌లోనూ సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అందుకు తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే శంకర్ హామీ ఇచ్చారు.

శబరిమలకు పాదయాత్రగా బయల్దేరిన భక్తులు

నందిగామ: నందిగామకు చెందిన అయ్యప్ప భక్తులు శనివారంశబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. స్వాముల పాదయాత్రను ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఆరుగురి భక్తుల బృందం శబరిమలకు బయల్దేరింది. 41రోజులు నడిచి వెళ్లి శబరిమలలో అయ్యప్పను దర్శించుకుంటామని భక్తులు తెలిపారు. కార్యక్రమంలో కుమార్‌గౌడ్, క్రిష్ణ, చంద్రపాల్‌రెడ్డి, నర్సింలు, వెంకట్‌రెడ్డి, డి.శంకరయ్యగౌడ్, దేవేందర్ ఉన్నారు.

హోం గార్డులు పోలీసు శాఖవారే

- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): హోం గార్డులు కూడా పోలీసు శాఖలో భాగమేనని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఎస్పీ హోం గార్డులతో దర్బార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు సమయ పాలన పాటిస్తూ క్రమశిక్షణతో మెలగాలని, తము పనిచేసే చోట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. పోలీసు శాఖలో పనిచేసే ప్రతి అధికారి పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేస్తేనే పోలీసు పేరు వస్తుందన్నారు. ఎవరూ కూడా జిల్లా పోలీసు శాఖకు చెడ్డపేరు వచ్చేలా ప్రవర్తించొద్దన్నారు. హోం గార్డుల అధికారులు తెలిపిన సమస్యలపై తన పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను కూడా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా హోంగా ర్డులు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించగా ఎస్పీ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆర్ఐ డేవిడ్, జిల్లా హోం గార్డుల విభాగం ప్రెసిడెంట్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్‌పాషా, జిల్లాలోని హోం గార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకిచ్చిన హామీలను అమలు చేయాలి

షాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేవైఎం స్వచ్ఛ భారత్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం షాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని పదేళ్లు దాటినా నిజమైన ఉద్యమకారులకు ఎలాంటి ఫలాలు దక్కలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు 10శాతం కేటాయించాలని, సంక్షేమ బోర్డు, కళాకారుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

దేశంలోనే తొలిసారి కుల గణన

- శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న మండలి చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

వికారాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్‌ను అనుసరించి దేశంలోనే తొలిసారి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని తెలంగాణ శాసన మండలి చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్‌లోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో కుల గణనపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అణగారిన వెనుకబడ్డ వర్గాల అభివృద్ధికి, రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు సర్వే దోహదపడుతుందన్నారు. గతంలో ఎన్టీరామారావు కాలంలో రాజకీయ పదవుల్లో బీసీలు, బలహీనవర్గాలకు సముచిత స్థానాన్ని కల్పించి వారి గౌరవాన్ని పెంపొందించారన్నారు. అదే దిశగా నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తోందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, మునిసిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు మహిపాల్‌రెడ్డి, అనంతరెడ్డి, ధారాసింగ్, స్వప్నపరిమల్, ముత్తహార్ షరీఫ్ పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డికి మతి భ్రమించింది'


పి.రఘువీరారెడ్డి

ధారూరు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డికి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని పీసీసీ ప్రధాన కార్యదర్శి పి.రఘువీరారెడ్డి శనివారం విమర్శించారు. వచ్చే ఏడాది జూన్‌కల్లా సీఎం రేవంత్‌రెడ్డిని కుర్చీ నుంచి దింపేస్తారని మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. బీజేపీ నాయకులకు ఇతర పార్టీల ప్రభుత్వాలను, ముఖ్యమంత్రులను దించడం తప్ప వారికి వేరే ధ్యాసే లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలతో కాంగ్రెస్ పార్టీకి బలమైన అనుబంధం ఉందని, మరో పదేళ్లపాటు రాష్ట్రంలో అప్రతిహతంగా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తీసుకురావడం చేతగాని బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై, సీఎంపై చౌకబారు విమర్శలుచేస్తే ఊరుకునేదిలేదని ఆయన హెచ్చరించారు.

'కుల గణనకు ఉపాధ్యాయుల నియామకం తగదు'

యాచారం, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): కుల గణనకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను నియమించడం తగదని, ఉపాధ్యాయులు మధ్యాహ్నం నుంచి కుల గణనకు వెళ్తే విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతుందని ఎస్‌టీయు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుట్టపాక ప్రవీణ్ కుమార్, సత్తు పాండురంగారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం వరకు పాఠశాలలు నడిపితే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని తెలిపారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను వయోజన విద్యకు ఉపయోగించడం సరి కాదన్నారు. టీచర్లను బోధనకు తప్ప ఇతర అవసరాలకు ఉపయోగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గమనించాలని ప్రభుత్వానికి సూచించారు. జూన్, జూలై నెలల్లో అడ్మిషన్లు, బదిలీలు, పదోన్నతులు తదితర కారణాలతో బోధనకు తీవ్ర ఆటంకం కలిగిందన్నారు. నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల గణన నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

మూసీ ప్రక్షాళనకు ఐక్యంగా పోరాడాలి



ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మూసీ ప్రక్షాళనకు అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి పోరాడాలని పర్యావరణవేత్త డాక్టర్ సాయిభాస్కర్‌రెడ్డి అన్నారు. నాగోల్ నుంచి నల్లగొండ జిల్లా అమనబోలు వరకు రెండు రోజుల పాటు చేపట్టిన మూసీ పాదయాత్ర శనివారం మధ్యాహ్నం ప్రతాప్ సింగారం, కొర్రెముల, ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు వద్దకు చేరుకుంది. చెరువులో నీటి పరిశీలించి అనంతరం ఆయన మత్స్యకారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూసీ నీటి కంటే జవహర్‌నగర్ డంపింగ్ నుంచి వచ్చే వ్యర్థాలతోనే చెరువుల్లోని నీరు కలుషితమై చేపలు చనిపోతున్నాయని మత్స్యకారులు తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణవేత్తలు నవీన్‌కుమార్, సత్యనారాయణ, పద్మ, అరణ్య, గీత, శ్రీశైలం, శంకర్, సుదర్శన్‌రెడ్డి, ధర్మారెడ్డి, పద్మారావు, స్థానికులు పాల్గొన్నారు.

రైల్వే వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి


కాంట్రాక్టర్‌తో చర్చిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని

ఘట్‌కేసర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్‌లోని రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ కాంట్రాక్టర్‌కు సూచించారు. కొంత కాలంగా వంతెన నిర్మాణ పనులు నిలిచిపోయిన విషయమై ఆమె శనివారం కాంట్రాక్టర్‌ను పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. పండుగల నేపథ్యంలో కార్మికులు వారి సొంత రాష్ట్రాలకు వెళ్లినందున పనులు నిలిచాయని కాంట్రాక్టర్ వివరించారు. త్వరలో కార్మికులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా, ఘట్‌కేసర్ రైల్వే వంతెన నిర్మాణ పనులు నిలిచిపోవడంపై ఆదివారం ఘట్‌కేసర్ రైల్వే వంతెన నిర్మాణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసనకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో చైర్‌పర్సన్ కాంట్రాక్టర్‌ను పిలిపించి పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పించడంపై వంతెన జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆందోళనకు పిలుపునిచ్చిన వెంటనే మంత్రినో, లేక కాంట్రాక్టర్‌నో కలిసి కుంటి సాకులు చెప్పడం కాకుండా పనులు చేపట్టి త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలి


వినతిపత్రం ఇస్తున్న అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు

దౌల్తాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలను ఇవ్వాలని అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు కోరారు. ఎంఈవో కార్యాలయంలో శనివారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పాఠశాలల్లో నిరంతరం విధులు నిర్వహిస్తున్న తమకు రెండు నెలల వేతనాలు ఇవ్వలేదన్నారు. సమయానికి వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందించాలని కోరారు.

ధారూరు మార్కెట్‌లో బీట్లు

ధారూరు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ధారూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం సాయంత్రం మొక్కజొన్న, సోయాబీన్ పంట ఉత్పత్తులకు బీట్లు నిర్వహించారు. ఈ బీట్లలో మొక్కజొన్న క్వింటాలుకు రూ.2,290 నుంచి రూ.2,480, సోయాబీన్ క్వింటాలు రూ.4వేల నుంచి 4,400 ధర పలికింది. మార్కెట్‌లో 529.5క్వింటాళ్ల మొక్కజొన్న, 30క్వింటాళ్ల సోయాబీన్ క్రయవిక్రయాలు జరిగాయని అధికారులు తెలిపారు.

కొడంగల్ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం


అడ్మిషన్ పొందుతున్న విద్యార్థినులు

కొడంగల్ రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతనంగా కొడంగల్ నియోజక వర్గంలో మంజూరు చేసిన బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు ప్రిన్సిపాల్ లిల్లీమేరి తెలపారు. కొడంగల్‌లో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. నర్సింగ్ కళాశాలలో మొత్తం 60 సీట్లు ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు వివరించారు. ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫై చేసి విద్యార్థులను కళాశాలలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ సునీత, సిబ్బంది ఉన్నారు.

'గట్టిప్పలపల్లిని మండలంగా ప్రకటించాలి'

తలకొండపల్లి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండలం చేయాలని గ్రామస్తులు పోరాటం ఉధృతం చేశారు. గ్రామస్తులు రాజకీయాలకతీతంగా జేఏసీగా ఏర్పడి శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు, గ్రామస్తులు, మహిళలు ర్యాలీ నిర్వహించారు. రిలే నిరాహార దీక్ష శనివారం రెండో రోజూ కొనసాగింది. దీక్షలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, అంజనేయులు, అనిల్, మల్లేశ్, కృష్ణ, డప్పు కళాకారులు రామకృష్ణయ్య, జంగయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితోనే తాండూరు అభివృద్ధి

● తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి



పనులు ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి

తాండూరు రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కృషితోనే తాండూరు అభివృద్ధి సాధ్యమని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గౌతాపూర్ వద్ద శనివారం గౌతాపూర్-చించొళి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్లలో తాండూరు రూపురేఖలు మారుతాయన్నారు. తాండూరు-చించొళి డబుల్ రోడ్డుకు రూ.35కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. తాండూరులో అభివృద్ధి కొనసాగడం లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్ చేసిన ఆరోపణలు అవాస్తవమన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఉత్తుత్తి జీవోలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప, జర్నప్ప, భాస్కర్‌రెడ్డి, రాజు, రాజ్‌కుమార్, ఎ జగదీష్, రాంచంద్రారెడ్డి, మల్లారెడ్డి, కె.శ్రీనివాస్ ఉన్నారు.

రైల్వే లైన్ల విస్తరణ!

● లింగంపల్లి - తాండూరు- వాడీ వరకూ..
● రెండు నుంచి నాలుగు లైన్ల పెంపునకు ప్రతిపాదనలు
● రైల్వే బోర్డుకు చేరిన డీపీఆర్

తాండూరు, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): రెండు లైన్ల రైలు మార్గాన్ని నాలుగు లైన్లకు విస్తరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. రైల్వే ఆధునికీకరణలో భాగంగా రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాలపై దక్షిణ మధ్య రైల్వే శాఖ దృష్టి సారించింది. ముంబై, పూణెలకు వెళ్లే రైలు మార్గం ప్రస్తుతం రెండు మార్గాలున్నాయి. ఈ మార్గంలో ఇప్పటికే జరుగుతున్న ఆధునికీకరణ పనులకు తోడు లైన్ల విస్తరణకు అధికారుల చర్యలు చేపట్టారు. ముంబై, పూణె రైల్వే మార్గం తాండూరు మీదుగా వెళ్లడమే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కనెక్టివిటీ ఉంది. ఈ నేపథ్యంలో నగరశివారులోని లింగంపల్లి రైల్వేస్టేషన్ నుంచి తాండూరు మీదుగా కర్ణాటక రాష్ట్రం వాడీ జంక్షన్ వరకు రెండు లైన్లను నాలుగు లైన్లుగా మార్చాలన్న ప్రతిపాదనలకు సంబంధించిన నివేదిక(డీపీఆర్)ను దక్షిణ మధ్య రైల్వే శాఖ రైల్వే బోర్డుకు పంపింది. లింగంపల్లి నుంచి వాడీ వరకూ



తాండూరు రైల్వే స్టేషన్

రెండు లైన్లనుంచి నాలుగు లైన్ల విస్తరణలో భాగంగా లింగంపల్లి-తాండూరు వరకు 100 కిలోమీటర్లు, తాండూరు-వాడీ (కర్ణాటక) వరకు 83 కిలోమీటర్ల దూరం ప్రస్తుతం ఎలక్ట్రికల్ సౌకర్యం ఉన్నందున రైలు మార్గాన్ని నాలుగు లైన్లు పెంచాలని ప్రతిపాదించారు. ఇప్పటికే రైల్వేబోర్డుకు నివేదిక పంపగా, గ్రీన్‌సిగ్నల్ ఇస్తే రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించే అవకాశం ఉంది. అలామెంట్, దూరం అంచనా వ్యయం, వివరాలను సమగ్ర ప్రాజెక్టు నివేదికలో పొందుపరిచారు. ఇతర రాష్ట్రాల అనుసంధానంలో భాగంగా ఈరైలు మార్గాల విస్తరణ చేపడుతున్నట్లు సమాచారం. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈమార్గాన్ని నాలుగు లైన్లుగా మార్పుచేయాలని డీపీఆర్‌లో పొందుపర్చారు. ప్రాథమిక సర్వేఫైనల్ లొకేషన్ సర్వేలు పూర్తయ్యాయి. ఈ మార్గంలో సిమెంట్, ధాన్యం, సుద్ద, తదితర రవాణా ఇతర ప్రాంతాలకు జరుగుతుంది. ప్రస్తుతం రెండులైన్లతో ఈ మార్గంలో శతాబ్ది, గరీబ్, రాజధాని వంటి రైళ్లు వెళ్తే ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు అరగంట నుంచి గంట సమయం వరకు పలు స్టేషన్లలో ఆగి వెళ్లాల్సి వస్తోంది. దీంతో నిర్ధారించిన సమయంలో గమ్యానికి చేరలేకపోతున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. అయితే చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఈ ప్రతిపాదనపై ప్రత్యేక దృష్టి సారించాలి. రెండు రాష్ట్రాల ప్రజలకు ఉపయోపగపడే ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేలా ఒత్తిడి తెస్తే ఫోర్‌లైన్ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉంటుంది. తాండూరుతో పాటు సరిహద్దు కర్ణాటక ప్రజలు కూడా తాండూరులో స్థిరనివాసం ఉంటున్నందున ఎంతో ఉయోగకరంగా ఉంటుంది.

క్రైం కార్నర్

క్రషర్ గుంతలో గల్లంతైన యువకుడి మృతదేహం వెలికితీత

కీసర రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): క్రషర్ గుంతలో గల్లంతైన యువకుడి మృతదేహాన్ని పోలీసులు ఎంతో శ్రమతో వెలికితీశారు. కీసర సమీపంలోని వన్నిగూడ వద్ద ఓక్రషర్ గుంతలో సంగారెడ్డి జిల్లా నారాయన్‌ఖేడ్‌కు చెందిన మారుతి రావు(24) శుక్రవారం గల్లంతైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న పోలీసులు మారుతిరావు కోసం చీకటి పడేంత వరకు గాలించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య ప్రత్యేక చొరవతో సిద్దిపేటకు చెందిన గజ ఈతగాళ్లను రప్పించారు. డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది, పోలీసులు, గజఈతగాళ్లు సంయుక్తంగా గాలింపుచర్యలు చేపట్టారు. గంటల తరబడి కష్టపడి క్వారీ గుంతలో రాళ్ల మధ్య చిక్కుకున్న మారుతీరావు మృతదేహాన్ని ఎట్టకేలకు వెలికితీశారు. బైక్, చెప్పులు వదిలి క్వారీ గుంతలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రేమ విఫలం కావడంతోనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అతడి మిత్రులకు సెల్‌ఫోన్ మెసేజ్ ద్వారా తెలిపినట్లు పోలీసులు వివరించారు. మారుతిరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్ టౌన్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీ కొనడటంతో ఓవ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మేడ్చల్ మండలం మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డి.అఖిల్(29) శుక్రవారం రాత్రి మేడ్చల్ పట్టణం అత్వేల్లి రేకుల బావి వద్ద జాతీయ రహదారిపై నుంచి తన బైక్‌పై నుంచి ఇంటికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో అఖిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి..

బొంరాస్‌పేట్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన బొంరాస్‌పేట్ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్-బీజాపూర్ హైవేలో తుంకిమెట్ల సమీపంలో రోడ్డుపై కల్వర్టు పక్కనే శనివారం ఓ మృతదేహం కనిపించింది. మృత దేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు తెలిపేందుకు వెనకడారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ అబ్దుల్ రవూఫ్ పోలీసు సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అనారోగ్యంతో యాచకుడు..

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో ఓ యాచకుడు మృతిచెందాడు. ఈ ఘటన పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఓ యాచకుడు (40) వెంకటాపూర్, జోడిమెట్లతో పాటు పరిసర గ్రామాల్లో భిక్షాటన చేసి వెంకటాపూర్ నాడెం చెరువు సమీపంలోని ఓచెట్టు కింద ఉండేవాడు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు పరిసరాలను పరిశీలించినా ఎలాంటి ఆధారాలు కనిపించకపోవడంతో మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేకాటస్థావరంపై పోలీసుల దాడులు

పూడూరు, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. చెన్‌గోముల్ ఎస్‌ఐ మధుసూదనరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బాకాపూర్‌లోని ఎండీ యూసుఫ్ ఫాంహౌస్‌లో పేకాడుతున్నట్లు పోలీసులకు శుక్రవారం సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు ఫాంహౌస్‌పై దాడిచేయగా, అక్కడ మన్నెగూడకు చెందిన బాయికాడి లక్ష్మయ్య, మహ్మద్ హుస్సేన్, ఎండీ సిరాజ్, మహ్మద్ యూసుఫ్‌ఖాన్, సయ్యద్ రవూఫ్, మహ్మద్‌తాజ్‌లు పట్టుబడ్డారు. వీరి నుంచి రూ.10,500ల నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ మధుసూదనరెడ్డి తెలిపారు.

వైన్‌షాప్‌లో చోరీ

పెద్దేముల్, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): వైన్‌షాప్‌లో చోరీజరిగిన ఘటన పెద్దేముల్ మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రంలో శ్రీకనకదుర్గ వైన్స్ ఉంది. ఇక్కడ కౌంటర్‌పై విధులు నిర్వహించే కలాల్‌రాజు ఎప్పటి మాదిరిగానే శుక్రవారం రాత్రి 10గంటలకు వైన్స్ షాప్ మూసి వెళ్లాడు. అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి వైన్స్‌కు వెనుకవైపు నుంచి ఉన్న కిటికీ చువ్వలను తొలగించి లోపలికి చొరబడ్డాడు. కౌంటర్‌లో ఉన్న చిల్లర డబ్బులు సుమారు రూ.5వేల నగదు, నాలుగు బ్లెండర్‌స్ప్రైడ్ ఆఫ్‌బాటిల్స్‌ను అపహరించాడు. ఉదయం కలాల్‌రాజు షాపు తెరిచి చూసి చోరీ జరిగినట్లు గమనించి వెంటనే యజమానికి ఫోన్‌చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీటీవీ ఫుటేజ్‌లో పరిశీలించగా చోరీకి వచ్చిన వ్యక్తి కేవలం డ్రాయర్‌పై ఉన్నాడు. తలకు మొత్తం నల్లటి మాస్క్‌వేసుకుని ఉన్నాడు. రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ గిరి తెలిపారు.

సాకారం దిశగా.. ఇంటి కల!

(5వ పేజీ తరువాయి)

మార్గదర్శకాలు విడుదలైన తరువాత మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి అర్హులను గుర్తించనున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావాలంటే తప్పనిసరిగా నిరుపేదలై ఉండాలి. పక్కా ఇల్లు ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యే అవకాశం లేదు. సొంత స్థలం ఉంటే ఆ స్థలం సొంతమేనా లేక ఏ విధంగా సంక్రమించిందనే వివరాలు సేకరించనున్నారు. గ్రామ, వార్డుల్లో సభల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్షేత్రస్థాయి పరిశీలనా పత్రంలో వివరాలన్నీ నమోదు చేయనున్నారు.

సమాచార సేకరణ

ఇదిలా ఉంటే, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంతకు ముందు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసిందా ? అనే సమాచారం సేకరించనున్నారు. ఇంతకు ముందు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసిన వారికి మళ్లీ కొత్తగా ఇళ్లు మంజూరవకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. కాగా, మొదటి దశలో సొంత ఖాళీ స్థలం ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుండగా, రెండో దశలో స్థలం లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

ఇందిరమ్మ ఇళ్లపై గంపెడాశ...

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలు తమ స్వంత ఇంటి కల సాకారం కాబోతుందనే ఆశతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక దిశగా కసరత్తు చేయనున్న నేపథ్యంలో సొంతింటికి నోచుకోని పేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. సొంత స్థలం ఉన్న పేదలకు అదే స్థలంలో కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టేందుకు రూ. 5 లక్షలు, స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వం ఖాళీ స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేయనుంది. ఇదిలా ఉంటే, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో ఇందిరమ్మ కమిటీలు కీలకంగా మారనున్నాయి. గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటయ్యే ఇందిరమ్మ కమిటీలు ఇళ్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించనున్నాయి. జిల్లాలో ఎంపిక చేసిన ఇందిరమ్మ కమిటీలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందిన తరువాత ప్రకటించనున్నారు. ఇందిరమ్మ కమిటీల నియామకం పూర్తయిన తరవాత ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రక్రియ ముందుకు సాగే అవకాశం ఉందని తెలుస్తోంది.

మెస్ చార్జీల పెంపు కృష్ణయ్య పోరాట ఫలితమే

తాండూరు, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేసిన పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం వసతి గృహాలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్‌చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ అన్నారు. గతంలో 3నుంచి 7వ తరగతి వరకు 950 నుంచి 1330, 8 నుంచి 10వ తరగతి వరకు 1100- 1140 వరకు కాలేజ్ విద్యార్థులకు 1500-2100 పెంచినట్లు తెలిపారు. అదేవిధంగా బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు న్యాయవాది జిలాని స్పందిస్తూ పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలుపెంచడం హర్షణీయమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కొడంగల్ రూరల్: గురుకుల పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచడం పట్ల పాఠశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గిరిజన గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వార్డెన్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



కొడంగల్ రూరల్: గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్, సిబ్బంది

సేవతోనే గుర్తింపు

నవాబుపేట, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): సేవతోనే గుర్తింపు లభిస్తుందని ఎంఈవో అబ్దుల్ రెహ్మాన్ అన్నారు. మండల కేంద్రంలో ఇన్‌చార్జి ఎంఈవోగా పని చేసిన గోపాల్ వికారాబాద్ జిల్లా వెంకటాపూర్ తండాకు బదిలీ కావడంతో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించి అబ్దుల్ రెహ్మాన్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాండు, శివకుమార్, రామ్‌రెడ్డి, ముస్తాఫ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల విధానంపై అవగాహన ఉండాలి

కులకచర్ల, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన ఉండాలని ఎంఈవో హబీబ్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో శనివారంవిద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సౌమ్యరెడ్డి, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారిగా చైతన్య

దోమ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రత్యేకాధికారిణిగా ఆర్.చైతన్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన పద్మజ బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో కులకచర్ల మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆర్.చైతన్య ఉద్యోగోన్నతిపై వచ్చినట్లు తెలిపారు.



ఆర్.చైతన్య

ప్రైవేట్ ఆస్పత్రులు ఉదారత చూపాలి

దోమ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం పట్ల ప్రైవేట్ ఆస్పత్రులు ఉదారత చూపాలని సర్పంచ్‌ల సంఘం దోమ మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం సాధన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, అన్వర్, రామస్వామి, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖోఖో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

తాండూరు, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అండర్-17 ఖోఖో పోటీల్లో తాండూరు గౌతమి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో శుక్రవారం అండర్-17 బాలుర ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖోఖో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో తాండూరు గౌతమి మోడల్ స్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు అనిల్ రాథోడ్, చందు యాదవ్‌లు ప్రతిభ కనబరిచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్ సంగారెడ్డి, ప్రిన్సిపాల్ కొండారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు గఫార్ అభినందించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదు



సభ్యత్వ నమోదులో యూటీఎఫ్ నాయకులు

బొంరాస్‌పేట్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదని యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గౌరారం గోపాల్, నరేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని బురాన్‌పూర్, మదన్‌పల్లి తండా, కాకర్ల గండి, దీప్లానాయక్ తండా, మహంతీపూర్ గ్రామాల్లో శనివారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, ఎండీ.అలీముద్దీన్, శివరాజ్, రమేశ్, వెంకటయ్య, రవి పాల్గొన్నారు.

కులగణనలో తప్పులు దొర్లకుండా చూడాలి



ఘట్‌కేసర్‌రూరల్: డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వద్ద తలుపునకు స్టిక్కర్ వేస్తున్న సిబ్బంది

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కులగణనలో తప్పులు దొర్లకుండా చూడాలని ఘట్‌కేసర్ ఎంపీడీవో గీతారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె అంకుశాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడలో పరిశీలించారు. ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల్లో మొత్తం 104మంది కులగణన చేస్తున్నారు. బ్లాకులుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి గోడలకు, ఇంటి తలుపులకు స్టిక్కర్ వేసి లిస్టు తయారు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మరోమూడు రోజుల్లో ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల్లో కులగణన పూర్తి అవుతుందన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

కీసర రూరల్: సర్వేను పకబ్బందీగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లను నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి ఆదేశించారు. పురపాలక పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను శనివారం పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలో రెండు రోజుల్లో 7,953 కుటుంబాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ నెల 6నుంచి సమగ్ర సమాచార సేకరణ సర్వేను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, బిల్ కలెక్టర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ లీవ్‌లో ఉన్న వారిని కుల గణన సర్వే నుంచి మినహాయించాలి

యాలాల: మెడికల్ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన సర్వే నుంచి మినహాయించాలని పీఆర్టీయూ యాలాల మండల అధ్యక్షుడు సి.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్.రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కులగణన సర్వేలో ఉపాధ్యాయులు పాల్గొనాలని ప్రభుత్వం ఆదేశించిందని, అయితే ఈ సర్వేలో మెడికల్ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయులతోపాటు చంటి బిడ్డల తల్లులకు, ఫిజికల్ ఛాలెంజ్డ్ ఉద్యోగులకు డ్యూటీ కేటాయించరాదని వారు కోరారు.

ఓటు సామాన్యుడి ఆయుధం

కొడంగల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు సామాన్యుడి ఆయుధమని తహసీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల, కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఓటు హక్కు ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ నెల 9, 10వ తేదిల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్‌లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బషీరాబాద్: ఓటు హక్కు ప్రాముఖ్యతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్ సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత బాలుర, బాలికలు పాఠశాలల్లో శనివారం విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

పెద్దేముల్: అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పెద్దేముల్ తహశీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈనెల 9, 10వ తేదీల్లో ప్రత్యేక క్యాంపేయిన్ ఉంటుందని, ఆయా తేదీల్లో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని చెప్పారు.



కొడంగల్: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

కులకచర్ల, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తహసీల్దార్ మురళీధర్ సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి దేవి కిషన్ పాల్గొన్నారు.

శబరిమలకు పాదయాత్ర

బషీరాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన గురుస్వామి సాయిల్‌గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు పలువురు శనివారం శబరిమలకు పాదయాత్రగా వెళ్లారు. ఈ యాత్రను తాండూరు మాజీ ఎమ్మెల్యే ఎం.నారాయణరావు ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తనయుడు ఎం.రోహిత్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వడ్డేశ్రీను, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వడ్డే ఉల్లప్ప, పవాన్‌ఠాగూర్, విశ్వనాథ్‌కదమ్, మాజీ ఎంపీటీసీ నరేష్‌చౌహన్, వడ్డే హన్మంతు తదితరులు రెండు కిలోమీటర్లవరకు స్వాముల వెంట నడిచారు. అనంతరం కొర్విచెడ్‌ఘని దేవాలయం వద్ద వడ్డే శ్రీను కుటుంబీకులు స్వాములను సత్కరించారు.

దౌలాపూర్‌లో రక్తమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

యాలాల , నవంబర్ 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దౌలాపూర్‌లో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు రక్తమైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 13వ తేదీన ఉదయం 7.21గంటలకు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి అమ్మవారి విగ్రహ ఊరేగింపు, గణపతిపూజ, పుణ్యాహవచనం, గౌరిపూజ, వాస్తుపూజ, నవగ్రహపూజ, మాతృకపూజ, వాస్తు మండలం, బ్రహ్మాది మండలం, అంకురార్పణం, ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ఠ, జలాధివాసం, ధాన్యాదివాసం, శయ్యాదివాసం, 14న షోడషోపచార పూజలు, హోమాలు, జపాలు, ఉదయం 11.55 గంటలకు విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ, పూర్ణాహుతి, 15న ఉదయం 8.55గంటలకు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, మహా మంగళ హారతి, బోనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

మంచు అధికంగా కురిస్తే పత్తి తీయొద్దు

పూడూరు, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మంచు అధికంగా కురుస్తున్నందున ఈ సమయంలో రైతులు పత్తిపంట కోయరాదని పూడూరు మండల వ్యవసాయాధికారి తులసీరాం అన్నారు. మండలంలోని పత్తి రైతుల పొలాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రైతులకు పలు సూచనలు చేశారు. అధిక వేడి ఉన్నప్పుడు పత్తిని తీస్తే వెంటనే నీడలో వేయాలని, ఇలా చేయడం వల్ల పత్తి నాణ్యతగా ఉంటుందన్నారు. పత్తి విప్పిన 5-6రోజుల్లో పత్తిని తీయాలని, లేదంటే తేమ ఎక్కువై మసి తెగులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. సీసీఐకి పత్తి విక్రయించడానికి తరలించే ముందు బాగా ఆరిన తర్వాత తేమ 8-12 శాతం మధ్య ఉన్నప్పుడు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి సాయిరాం, పట్లోళ్ల రామకృష్ణారెడ్డి, పెంటయ్య పాల్గొన్నారు.



పత్తి సాగుపై అవగాహన కల్పిస్తున్న తులసిరాం

బీఎస్ఎన్ఎల్ మెంబర్‌గా శాంత్‌కుమార్

తాండూరు, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర ఓబీసీ నాయకుడు గాజుల శాంత్‌కుమార్‌ను కేంద్ర ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్ మెంబర్‌గా నియమించింది. ఈ మేరకు నియామక పత్రాన్ని జారీ చేయగా ఆ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శాంత్‌కుమార్‌ను శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు.రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణం ముదిరాజ్, జిల్లా కార్యదర్శి భద్రేశ్వర్, కౌన్సిలర్లు లలిత, సాహు శ్రీలత సన్మానించారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

దోమ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు సీఎం సహాయనిధి అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని ఖమ్మం నాచారం గ్రామానికి చెందిన బోయిని కిష్టప్పకు శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతికుమార్, బండి యాదయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా బీజేపీ సభ్యత్వాలు

పరిగి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): బీజేపీలో సభ్యత్వం పొందేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని బీజేపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్ అన్నారు. పరిగిలో శనివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, హరినాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాలంపేట్‌లో సంతాపం తెలుపుతున్న తిరుపతిరెడ్డి

దౌల్తాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాలంపేట్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాసచారి, గోకఫస్లాబాద్ గ్రామానికి చెందిన బండ కేశవరెడ్డి తండ్రి ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి పరామర్శించారు. ఆయా గ్రామాల్లో శనివారం పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్రావ్, నందారం ప్రశాంత్, వెంకట్రాములు, ప్రమోద్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొటం రాములు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి

పరిగి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): యువతకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని పరిగి మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి అన్నారు. పరిగిలోని ఎంఎస్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తమ సబ్‌జెక్టుల విద్యతోపాటు కంప్యూటర్ శిక్షణ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ నిర్వాహకులు శంకర్, మోహన్, బీఆర్ఎస్ నాయకులు శశాంక్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.



కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి